## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నిక్కార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

రామసముద్రం, నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, ఒంటిమిట్ట మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**



నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

18 వ వసంతంలోకి

# అన్నమయ్య

గురువారం 17 ఏప్రిల్ 2025 : పేజీలు 8


# "దేశం" ద్రోహి




## బడాయి సుబ్బడ్డి రూటే వేరు,,,

◆ సోషల్ మీడియాలో పార్టీ నాయకులపై అసత్య ప్రచారాలు,,,

◆ తెలుగు తమ్ముళ్లకు పనులిస్తే బాధెందుకో?

◆ఉపకారులకు అపకారి చేసే వారి లక్ష్యం ఏమిటో,,,

2

◆ పార్టీ నీ భ్రష్టు పట్టించడమే ఆ ఎన్. ఎల్. టి నాయకుని లక్ష్యం,,,

◆ కూర్చున్న కొమ్మనే నరికే యత్నం,,, ◆పనిచేసే వారిపై ఆరోపణలు,,, ◆ టిడిపి కార్యకర్తలే అతని టార్గెట్,,,

◆నియోజవర్గ, పార్లమెంటు స్థాయి నాయకులపై విసుర్లు,, ◆ తానే పార్టీని నడిపిస్తున్నట్లు బిల్డప్పు,,,

# పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక భరోసా

-మేకవారిపల్లిలో అట్టహాసంగా మినీ గోకులాలు ప్రారంభించిన చమర్తి

-రాజంపేటకి మంచి రోజులు వచ్చాయి

-అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం,,

-కలిసికట్టుగా పనిచేసి టిడిపి గౌరవం నిలబెడుదాం,,

-రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

-చమర్తికి భారీ ఘన స్వాగతం పలికిన మేకవారిపల్లి గ్రామస్తులు తెలుగు తమ్ముళ్లు

-టిడిపి మండల అధ్యక్షుడు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు ఆహ్వానం మేరకు హాజరైన చమర్తి



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** చంద్రన్న సారథ్యంలో కుటుంబ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక సదుపాయాలతో పాటు, ప్రతిరంగాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ అభివృద్ధితో పాటు, సంక్షేమాన్ని వేగవంతంగా అమలు చేస్తుందని

మిగతా 2లో

# ములకలచెరువు ఆర్టీసీ బస్టాండ్ ఎక్కడో...?

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా...?

ముఖద్వారం లేని ఆర్టీసీ బస్టాండ్...!

అభివృద్ధి చెందని ఆర్టీసీ బస్టాండ్..!

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో పట్టణం నడిబొడ్డను ఆర్టీసీబస్టాండ్ అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. జాతీయ రహదారికి ఆనుకునిఉన్న ఆర్టీసీ బస్టాండ్ 1991 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విపి రామారావు శంకుస్థాపన చేశారు. ఇప్పటికీ 34 సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధి మాత్రం శూన్యం. ప్రయాణికులకు ఆర్టీసీ బస్టాండ్ ఎక్కడ ఉన్నదో తెలియని పరిస్థితి

మిగతా 3లో



సూర్య
www.suryaa.com

గురువారం
17 ఏప్రిల్ 2025

## వీఆర్వో పై దాడికి పాల్పడ్డ నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష



**పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్:** వీఆర్వో పై దాడి కేసులో నిందితుడికి 6నెలలు జైలు శిక్ష విధిస్తూ తంబళ్లపల్లె కోర్టు న్యాయమూర్తి ఉమర్ ఫరూక్ బుధవారం తీర్పు చెప్పారు. ఏపీపి కథనం మేరకు.. పిటిఎం మండలం, రేకులకుంట పల్లెకు చెందిన సీత వెంకటరమణారెడ్డి 2015లో ప్రభుత్వ భూమి కబ్జా చేశాడు. ఆ విషయమై నిలదీసిన విఆర్ఓ పై దాడికి పాల్పడడంతో అప్పటి ఎస్ ఐ కేసు నమోదు చేశారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి జడ్జి 6నెలల జైలు శిక్ష 10వేల జరిమానా విధించారు.

## నేటి నుంచి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట పూజలు

**సుండుపల్లె మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాయవరం పంచాయతి కుడుం వాండ్లపల్లె లో



నిర్మించిన ఆలయంలో అనంతపురం గంగమ్మ విగ్రహ ప్రతిష్టాపన పూజలు నిర్వహించనున్నట్లు నిర్వహకులు కుమార్,ప్రవీణ్,గిరి,రవి,నందలు తెలిపారు.గురువారం ఉదయం గణపతి పూజ తో ప్రారంభించి అర్చక స్వాములచే కలశ హెూమ పూజలు చేయనున్నట్లు తెలిపారు.శుక్రవారం ఉదయం అమ్మవారి మూల విరాట్ ను ఆలయంలో ప్రతిష్ట చేయనున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా రెండు రోజులు ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించడానికి నిర్వహకులు ఏర్పాట్లు చేశారు.





## పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట మండలం మేక వారి పల్లెకు చెందిన మేక పద్మావతమ్మ కు చెందిన గోశాలను తెలుగు తమ్ముళ్లతో కలిసి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాజంపేటకు మంచి రోజులు వచ్చాయని, ప్రతి టిడిపి నాయకుడు కార్యకర్త కలసికట్టుగా పనిచేసి రాజంపేటలో టిడిపి గౌరవం నిలబెడదామని, ప్రతిపక్షాలను మట్టి కరిపించాలన్న , రాజంపేట లో టిడిపి జెండా ఎగరాలంటే అభివృద్ధి , సంక్షేమం ప్రతి గ్రామంలో నెలకొల్పాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.బుధవారం రాజంపేట మండల పరిధిలోని మేక వారి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా గోమాతలకు ప్రత్యేక పూజలు చేసారు. రాజంపేట నియోజకవర్గంలో బలమైన కార్యకర్తల బలంఉన్నపార్టీ టిడిపి అని,టిడిపి బలం కు తోడు అభివృద్ధి, సంక్షేమం తొడవుతే భవిష్యత్తులో టీడీపీ కి తిరుగు లేదని,కావున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యం లో కలసి కట్టుగా పని చేసి రాజంపేటలో టిడిపి జెండాఎగరవేద్దాం అని, నాయకులకు ,కార్యకర్తలకు అన్నివిధాల అండగా ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# "దేశం"ద్రోహి

**అన్నమయ్య జిల్లాలో తెలుగుదేశం పార్టీ కోసం నిజాయితీగా పనిచేస్తూ నిఖార్సయిన కార్యకర్తలకు ఉపకారం చేసుకుంటూ పోతున్న నాయకులపై లేనిపోని నిందలు వేస్తూ పార్టీకి అపకారం చేసే ఒక షర్టు నలగని నాయకుడి లీలలు అన్నీ ఇన్నీ కావు. దేశంలో ఉంటూ దేశాన్ని నాశనం చేయాలని చూసే వారిని దేశద్రోహి అన్నట్లే, అన్నం పెట్టిన పార్టీకే సున్నం పెట్టే నాయకులను కూడా దేశద్రోహులు అనొచ్చని తెలుగు తమ్ములు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈయనను అందరు ముద్దుగా ఎన్ఎల్టి నాయకుడు అని కూడా పిలుస్తారు.అంటే నాన్ లోకల్ టిడిపి అని అర్థం. ఆ నాయకుడు తక్కువ, కార్యకర్తకు ఎక్కువ అన్న చందాన పార్టీలో ఉండే ఆయన తను డబ్బు సంచులు మూటగట్టుకోవడం కోసం విపక్ష పార్టీ నేతలతో కుమ్మక్కై పార్టీకి అప్రతిష్ట మూటగడుతున్నాడు.తాను పాలన ఎమ్మెల్సీ అనుచరుడు అంటూ హంగామా చేయడం,ఇప్పుడిప్పుడే గాడిన పడి ఒక్క తాటిపైకి వస్తున్న రాజంపేట నియోజకవర్గం టిడిపి నీ భ్రష్టు పట్టించేందుకే ఆ షర్టు నలగని నాయకుడు ప్రతిపక్షాలతో కలిసి చేస్తున్న ప్రయత్నమే సోషల్ మీడియా లో ఆ బడాయి సుబ్బడి చేస్తున్న ప్రచారాలు,,**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అమ్మా పెట్టదు,అడక్క తిననివ్వదు అనే సామెత టిడిపి ముసుగులో వైసీపీకి సహకరించే కొంతమందికి కరెక్ట్ గా సరిపోతుందని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాజంపేట నియోజక వర్గం సుండుపల్లి కి చెందిన ఒక నాయకుడు సోషల్ మీడియాలో గతంలో రాజంపేటకు పోటీచేసి ఓటమిచెందిన సుగవాసి సుబ్రమణ్యంపై తీవ్ర ఆరోపణలు చెయ్యడం, ఇప్పుడిపుడే అందరిని కలుపుకొని టిడిపినీ గాడిన పెడుతున్న రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు అసలైన టిడిపి నాయకులకు పనులు ఇవ్వడంపై అసత్య ఆరోపణలు చెయ్యడం, ఊహ తెలిసినప్పటి నుండి టిడిపికి పనిచేస్తున్న నాయకులను వైసీపీ నాయకులు అంటూ ప్రచారం చెయ్యడం,స్థానిక సంస్థల ఎన్నికలలో టీడీపీ వారిని బెదిరించి ఏకగ్రీవం చేసుకున్న అప్పటి నాయకులకు వత్తాసు పలకడంతోపాటు తాను మాత్రమే గొప్ప నాయకుడు అని చెప్పుకుంటున్న నాయకుడు అసలైన లక్యం వైసీపీ డైరెక్షన్‌లో పనిచేయడమే.ఎందుకంటే తనకు ప్రతి పక్షంలో ఉన్నపుడు తాను ఉన్న ప్రాంతంలో బాగా సహకరించిన వైసిపి బడనాయకులకు స్వామి భక్తి చేయాలంటే రాజంపేట నియోజకవర్గంలో టీడీపీ బలోపేతం కాకూడదు. అలా జరగాలంటే టిడిపినీ నడిపిస్తున్న,ఆరాధిస్తున్న అసలైన నాయకులు, కార్యకర్తలపై దుమ్ము పోయడమే ఆ పసుపు బులుగు కలగలిపిన నాయకుని పని.

**2019 నుండి 2024 వరకు సారు ఎక్కడ?**

నేడు అధికారంలోకి టిడిపి వచ్చాక దేశ నాయకుడిలా వ్యవహరిస్తూ టిడిపిపై, నాయకులపై కార్యకర్తలపై అసత్య ప్రచారాలు చేస్తున్న సుండుపల్లికి చెందిన బడా నాయకునిగా ఫీల్ అయ్యే మాయ నాయకుడు 2019 నుండి 2024 వరకు ఎక్కడికి వెళ్లారని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో అప్పటి వైసీపీ నాయకుడు నేటి టీడీపీ నాయకునిగా వ్యవహరిస్తున్న నాయకునితో కలసి టీడీపీ కార్యకర్తలను ఎన్నికల నుండి విరమించుకోవాలని బెదిరించి వైసీపీకి సంపూర్ణ సహకారం అందించిన గొప్ప టిడిపి నాయకుడు సిగ్గు లేకుండా టీడీపీ కోసం పనిచేస్తున్న నాయకులను విమర్శించడం చూస్తుంటే వైసీపీ పెద్దలవద్ద ముడుపులు బాగా అందాయని స్పష్టమవుతుందని సుండుపల్లి తెలుగు తమ్ముళ్ళు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏనాడు తన సొంత మండలంలో కనిపించకుండా, వైసిపి అగ్ర నాయకులతో కుమ్మక్కై టిడిపిని భ్రష్టు పట్టించడమే కాకుండా, కేవలం ఎన్నికల సమయంలో డబ్బులు పంచే కార్యక్రమంలో పాల్గొని పోటీచేసే నాయకులను నిలువునా ముంచేసే ఇలాంటి నాయకులు చేసే విమర్శలకు తెలుగు తమ్ముళ్లే తగిన గుణపాఠం చెబుతారని పలువురు టీడీపీ నాయకులు హెచ్చరించారు .

**గత ఎన్నికలో సుండుపల్లిలో ఆయన పొడిచిందేమిటో?**

నేను ఎమ్మెల్సీ అనుచరున్ని, సుండుపల్లి లో బడా నాయకుణ్ణి అంటూ నియోజకవర్గ నాయకులను, కార్యకర్తలపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వ్యతి 2019లో టిడిపి తరఫున పోటీచేసిన అభ్యర్థి కి ఎలా సెట గోపం పెట్టారో అందరికి తెలుసు.అలాగే 2024 లో అభ్యర్థిపై తప్పుడు ప్రచారాలుచేస్తున్న ఈ ఘనుడు మరి ఎన్నికల సమయంలో టిడిపికి సహకరించకుండా ఎక్కడికి వెళ్లారని,తిరుపతిలో ఉన్న వైసీపీ బడా నాయకుని కటాక్షం కోసం ఇప్పుడు వచ్చి ఆరోపణలు చేస్తే నమ్మే పరిస్థితులలో ఎవరు లేరని, ఈ బడాయి సుబ్బడి వల్ల పార్టీకి నష్టంతప్ప లాభం లేదని,దమ్ముంటే ఆరోపణలకు సాక్ష్యాలు చూపాలని టీడీపీ వర్గాలు సవాలు విసురుతున్నారు.

**నన్ను వైసీపీ అనడానికి సిగ్గుండాలి**
**-వెంకటరమణ నాయుడు అలియాస్ వంశీ**

తనకు ఊహ తెలిసినప్పటినుండి టీడీపీలోనే ఉన్నామని,స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా సర్పంచ్ గా నిలబడితే వైసీపీ నాయకులతో కుమ్మక్కు అయ్యి తనను,తన కుటుంబాన్ని బెదిరించిన వ్యక్తి నన్ను వైసీపీ నాయకుడు అనిచెప్తూ ఆరోపణలు చెయ్యడానికి సిగ్గుండాలి అని వెంకటరమణ నాయుడు అలియాస్ వంశీ ఆగ్రహం వ్యక్తంచేశారు. రేషన్‌డీలర్ సంబంధించి నిబంధన మేర ఇంటర్వ్యూలకు హాజరై అర్హత సాధించామని, తమ ముందు నుండి అసలైన టిడిపి కార్యకర్తలను కాబట్టే పార్లమెంట్ అధ్యక్షులు తమకు పనులు కేటాయించారని, ఆమెపై ఆరోపణ చేసిన వ్యక్తులు మాదిరిగా తిరుపతిలో వైసీపీ నాయకులతో చట్టపట్టలేసుకొని తిరుగుతూ, గ్రామాలలో మాత్రం టిడిపిని చెప్పుకోవడం లేదని, దమ్ముంటే తాము వైసిపి నాయకులను నిరూపించాలని వంశి సవాల్ విసిరారు. అసలైన టిడిపి కార్యకర్తలకు కూడా మంచి జరుగుతుంటే ఓర్వలేని ఇలాంటి నాయకుల వలన కష్టపడ్డ కార్యకర్తలకు విలువ లేకుండా పోతుందని, ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించి ఇలాంటి నాయకులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## వీళ్లు వైసిపి నాయకులు అని నిరూపించే దమ్ముందా?

టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు వైసీపీ నాయకులకు పనులు కేటాయిస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు బడాయి బాలరాజ్ ఆరోపణలు నిరూపించాలని తెలుగు తమ్ముళ్లు సవాల్ విసిగిస్తున్నారు. మరి క్రింద సుండుపల్లి మండలంలో కూటమి ప్రభుత్వంలో పనులు చేపడుతున్న వ్యక్తుల పేర్లు ఊర్లు పొందుపరుస్తున్నాం. చేసిన ఆరోపణలు నిజమైతే, నిజమైన నాయకుడు అయితే వీరిలో ఎవరు వైసీపీలో తెలియజేయాలని సదరు ఖద్దరు నలగకుండా పెత్తనం చెయ్యాలని చూస్తూ ఆరోపణలు చేస్తున్న నాయకునికి సవాలు విసురుతున్నారు.మరి సుండుపల్లి ప్రజలకు కూడా క్రింది నాయకులు ఎవరో తేల్చాలని కార్యకర్తలు తెలియజేస్తున్నారు.

1. చంద్రమౌళి-ఐదు లక్షలు-మాచి రెడ్డి గారి పల్లి
2. ఎల్.వి రమణ -9 లక్షలు -మాచి రెడ్డి గారి పల్లి
3. సురేష్ నాయుడు -18 లక్షలు -టి. సుండుపల్లి
4. రెడ్డప్ప -10 లక్షలు - ముదుంపాడు
5. మల్లికార్జున -9 లక్షలు -కమ్మ గుట్టపల్లి
6. రెడ్డి రాణి -2 లక్షలు -టి. సుండుపల్లి
7. కిరణ్ కుమార్ -13 లక్షలు - జి. రెడ్డివారిపల్లి
8. బెల్లాల రమణ -9 లక్షలు -మడితాడు
9. మోహన్ బాబు -15 లక్షలు -తిమ్మసముద్రం
10. శివరాం -5 లక్షలు -తిమ్మసముద్రం
11. చిన్న నాయక్ - 5 లక్షలు -వాన రాజు పల్లి
12. రఘునాథరెడ్డి - 4 లక్షలు -వాన రాచ పల్లి
13. వెంకటయ్య - 5 లక్షలు -గొల్లపల్లి
14. రాజు నాయుడు -10 లక్షలు -గుండ్లపల్లి
15. శ్రీధర్ - 5 లక్షలు -బెస్తపల్లి
16. వంశీ నాయుడు - 4 లక్షలు -చప్పిడివాండ్లపల్లి
17. వై వి రమణ - 5 లక్షలు - జి. రెడ్డివారిపల్లి

## బొమ్మవరంలో శివాలయం పున:ప్రతిష్ట



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలం బొమ్మరంలో అతి పురాతనమైన 4వేల సంవత్సరాలు చరిత్ర కలిగిన శివాలయం అంతేగాకుండా ఈ శివాలయం శిథిలావస్థలో ఉండగా దీనిని గ్రామ ప్రజలందరూ చందాలు వేసుకొని మరియు దాతల సహకారంతో ఈ గుడి నిర్మాణం చేపట్టడం జరిగినది. ఈ గుడిని మళ్లీ పునః ప్రతిష్ట కంచి పీఠాధిపతులు విజయేంద్ర సరస్వతి చేతులమీదుగా ప్రతిష్టించడం జరిగినది అంతేకాకుండా గ్రామస్తులందరూ కలసికట్టుగా నిర్మించుకోవడం జరిగినది . శివాలయంలోని విగ్రహానికి తాతలనాటి చరిత్ర ఉన్నది. ఈ శివాలయంలో కోరిన కోరికలు తీర్చే భక్తులకు కొంగు బంగారంలా సంతానం మరియు భక్తుల కోరికలు తీర్చే దేవుడిలా భక్తులకు దర్శనమిస్తాడు గుడిమల్లం తర్వాత అన్నమయ్య జిల్లాలోని ఓబులవారిపల్లి మండలం బొమ్మవరంలో ఉన్న బ్రహ్మరూప శివలింగం ఇది ఒక్కటే. అంతేకాకుండా ఈ గ్రామంలో వెలసిన అభయ ఆంజనేయ స్వామి వెలసినారు మొదట శివాలయం దర్శించుకున్న అనంతరం వెలసిన అభయ ఆంజనేయస్వామి దర్శించుకోవడం ఇక్కడి ఆనవాయితీ అంతేకాకుండా ఆంజనేయ స్వామి కూడా 4000 సంవత్సరాల చరిత్ర కలిగినది. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరిగినది.

## మేకలు, గొర్రెలకు ఈ.టి వ్యాక్సిన్ వేయించుకోవాలి



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండలంలోని మేకలు గొర్రెలు పెంపకం దారులు ప్రతి ఒక్కరూ వారికి సంబంధించిన మేకలకు గొర్రెలకు కచ్చితంగా ఈ.టి వ్యాక్సిన్ వేయించుకోవాలి అని ఏడి వీరభద్రా చారి చిట్వేలు వెటర్నరీ డాక్టర్ భువనేశ్వరి తెలియజేశారు కారణం తొలకరి చినుకులు పడడం వల్ల అప్పుడే మొలకెత్తే గడ్డి తిన్నప్పుడు జంతువులకు చిటుకు వ్యాధి రావడం జరుగుతుంది ముందు జాగ్రత్తగా మూడు నెలల ముందుగానే ఆ వ్యాధిని జంతువులకు దరిచరణీయకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో ఈ వ్యాక్సిన్ మా సిబ్బంది ప్రతి పంచాయతీలో వేస్తున్నారని కచ్చితంగా మీ ఇళ్ల దగ్గరికి వారు వస్తారని ఆ వ్యాక్సిన్ వేయించుకోండి అని ఆమె తెలియజేశారు ఈ వ్యాధి లక్షణాలు కండరాలు ఉబ్బడం లాంటివి జరుగుతాయని వారు అన్నారు పశుసంవర్ధక శాఖ సిబ్బంది బాల ఓబయ్య, బాలాజీ ,అరవింద్, నిస్సి, గోవర్ధన్ ,లక్ష్మణ్ తదితరులు ఆయా పంచాయతీలలో వ్యాక్సిన్ వేసే కార్యక్రమంలో పాల్గొంటున్నారు పశుసంవర్ధక శాఖ పనితీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఫోన్ చేసిన వెంటనే సిబ్బంది తక్షణమే స్పందించడం ఇంతకుముందు ఎప్పుడూ ఇలా లేదని సిబ్బంది పనితీరు పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన అరటి రైతులను తక్షణమే ఆదుకోవాలి : వ్యవసాయ కార్మిక సంఘం.




**ఓబులవారిపల్లి మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం వై కోటలో ఈదురు గాలులకు పడిపోయిన అరటి తోటలను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం జయరామయ్య వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం రమణ ఓబులవారి పల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి స్థానిక మండలంలో వై కోట ప్రాంతంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకి పడి పోయిన అరటి తోటల పేద రైతులను తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని, ఒక్కొక్క అరటి రైతు వేలకు వేలు అప్పులు చేసి అరటి తోటను పెంచుకొని ఇంకా పదిరోజుల్లో కాయలు కొట్టుకునే సందర్భంలో చేతికి వచ్చే సందర్భాల్లో తోటపడిపోవడం చాలా బాధాకరం అని వారు తెలియజేశారు. ప్రభుత్వం ప్రభుత్వాధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య కోరుతున్నారు.



# స్వయం ఉపాధి పథకాలకు వందశాతం రుణాలు ఇవ్వాలి





### -2025-26లో ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక కింద జిల్లాకు 563 యూనిట్ల కేటాయింపు
### -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎస్సీల స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకర్లు వందశాతం రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో 2025-26లో ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక కింద ఏపీ ఆన్లైన్ బెనిఫిషరీ మేనేజ్మెంట్ అండ్ మోనిటరింగ్ సిస్టం వెబ్సైట్ ద్వారా ఎస్ సి ల స్వయం ఉపాధి పథకాలకు రుణాల మంజూరు అంశంపై బ్యాంకర్లతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీలకు ఉపాధి కల్పన, స్వయం ఉపాధికి ప్రోత్సాహం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ మేరకు 2025-26లో ఎస్సీ ప్రణాళిక కింద జిల్లాకు 563 యూనిట్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ 563 యూనిట్లకు వివిధ సెక్టార్లలో రూ.2341 లక్షలు రుణాలు ఇవ్వాలని, ఇందులో రూ.924 లక్షలు 40 శాతం మేర రాయితీగా పరిగణిస్తారని చెప్పారు. ఈ కార్యాచరణ ప్రణాళిక అమలుకు ప్రభుత్వం కాలపరిమితిని నిర్దేశించిందన్నారు. కమిటీ ద్వారా ఎంపిక చేసిన అర్హుల వివరాలను ఎస్సీ కార్పొరేషన్ మరియు ఎంపీడీవోలు సమన్వయంగా ఆన్లైన్లో నమోదు చేస్తారని చెప్పారు. ఇందుకు సంబంధించి తగిన కార్యాచరణ రూపొందిం చుకొని అర్హులైన వారందరికీ రుణాలు అందజేయాలని బ్యాంకుల వారీగా ఇచ్చిన లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలని బ్యాంకర్లకు సూచించారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా ఎస్సీలకు రుణాలు అందించడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి లోకి వస్తాయన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాలను పాటించి కాలయాపన చేయకుండా త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలన్నారు. అర్హుల ఎంపికకు సంబంధించి ఎంపీడీవోలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

**జిల్లాకు 34 డ్రోన్ యూనిట్లు**

వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీ డ్రోన్లను ఉపయోగించడం ద్వారా అత్యుత్తమమైన ఫలితాలను పొందేందుకు ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు చేయూతను అందిస్తోంది. ఈ క్రమంలో వ్యవసాయంలో డ్రోన్ వినియోగం పెంచడానికి కూడా రుణాలు అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లాకు 34 డ్రోన్ యూనిట్లు మంజూరు కావడం జరిగింది. ఒక్కొక్క బృందంలో ఐదు మంది సభ్యులతో యూనిట్ ఏర్పాటు చేస్తారు. 80 శాతం రాయితీతో డ్రోన్ యూనిట్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. బ్యాంకులు కేవలం 20 శాతం మాత్రమే రుణాలు అందించాలి. డ్రోన్ యూనిట్లకు కూడా కాలయాపన చేయకుండా త్వరితగతిన రుణాలు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలను చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది భాస్కర్, వివిధ బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# ములకలచెరువు ఆర్టీసీ బస్టాండ్ ఎక్కడో...?

**(మొదటి పేజీ తరువాయి)**జాతీయ రహదారిపై కనీసం ములకలచెరువు ఆర్టీసీ బస్టాండ్ అని ముఖ ద్వారం కూడా కనపడని పరిస్థితి ఉంది.. ఈ బస్టాండ్ కి అన్ని వైపులా సుమారు 2 కిలోమీటర్ల దూరం వరకు పట్టణం అభివృద్ధి చెందినది. కానీ ఆర్టీసీ బస్టాండ్ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. ఎన్ని ప్రభుత్వాలు మారినా,ఎంత మంది నాయకులు మారినా,బస్టాండ్ గురించి పట్టించుకునే వారు లేక"ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు"ఉంది. రైల్వే స్టేషన్ కు కూత వేటు దూరంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ కు నిత్యం వందలాది మంది ప్రయాణికులతో రద్దీగా ఉండే బస్టాండ్ కనీస సౌకర్యాలు లేక త్రాగునీరు,మరుగుదొడ్లు,విద్యుత్ సదుపాయం కూడా ప్రయాణికులకు అందుబాటులో లేవని, ప్రయాణం చేసే వృద్ధులు,మహిళలు కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు.రాత్రి వేళలో బస్ స్టాండ్ వైపు వెళ్లాలన్న ప్రయాణికులు,సామాన్య ప్రజలు,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు కూడా చెత్తాచెదారంతో నిండి దర్శనమిస్తుంది.ఇక వర్షాకాలం వస్తే చాలు.. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణమంతా బురదమయంగా మారుతుంది. అసలు బస్టాండ్ లేదా అన్నట్టు తలపిస్తుంది.పలు సార్లు ప్రయాణికులు ఈ బురదలో వాహనాలు జారిపడిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి.దీంతో బస్టాండ్ కు వెళ్లాలంటే ప్రయాణికులు జంకే పరిస్థితులు ఏర్పడ్డాయి.అదేవిధంగా బస్టాండ్ పక్కన చెత్త చెదారం తో కూడిన బురద దీంతో దోమలు ఈగలతో దుర్వాసన రావడంతో ప్రయాణికులు జంకుతున్నారు. బస్టాండ్ లోపల దుకాణదారులు వారి కేటాయించిన స్థలం కంటే ఇస్తారాజంగా షాపులు ముందుకు వేసుకొని దర్జాగా వ్యాపారాలు సాగిస్తున్నారు. వాహనదారులు బస్టాండ్ లోపలికి వెళ్లాలన్నా వెళ్లలేని పరిస్థితి కనబడుతుంది. ప్రస్తుతం భిక్షాటన చేసుకునేవారికి,అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారికి నిలయంగా మారింది.సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆచరణకు నోచుకోని బస్టాండ్ ను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపట్టాలని, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### అభివృద్ధి చెందితే ఆర్టీసీకి కూడా మంచి ఆదాయం పెరుగుతుంది...

ములకలచెరువు ఆర్టీసీ బస్టాండ్ రైల్వే స్టేషన్ కు దగ్గరలో ఉంది కాబట్టి పక్క రాష్ట్రం కర్ణాటక నుండి హైదరాబాదు, చెన్నై వెళ్లడానికి నిత్యం ప్రయాణికులు వస్తూనే ఉంటారు. వారికి ఆర్టీసీ బస్టాండ్ ఎక్కడుందో కూడా తెలియని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్టాండ్ ముఖద్వారం ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుందని సంబంధిత అధికారులు స్పందించి ఆర్టీసీ బస్సులు బస్టాండ్ లోపలికి వచ్చి వెళితే ప్రయాణికుల రద్దీ పెరిగి దుకాణదారులకు వ్యాపారం జరిగితే ఆర్టీసీ బస్టాండ్ మరింత అభివృద్ధి చెందుతుంది..



**పి.మయిన్ భాష..**
**మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,ములకలచెరువు**

### అధికారులు స్పందిస్తే అభివృద్ధి చెందుతుంది...

జాతీయ రహదారిపై వెళ్లే ఆర్టీసీ బస్సులు బస్టాండు లోపలికి వచ్చి వెళితే ప్రయాణికులు రోడ్డుపై వేచి ఉండకుండా బస్టాండు లోపలనే ప్రయాణాలు సాగిస్తారు. ప్రయాణికులు రోడ్డుపై నిలబడడం వల్ల బస్సులు రోడ్డుపై ఉంచి ప్రయాణికులు దిగడం ఎక్కడం జరుగుతుంది. అందువల్ల ట్రాఫిక్ అంతరాయం కలిగి నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అధికారులు స్పందించి ఆర్టీసీ బస్సులు లోపలికి వెళ్ళేటట్టు చూడాలని బస్టాండులో మరుగుదొడ్లు లేక ఇష్టం వచ్చినట్టు ఎక్కడబడితే అక్కడ పబ్లిక్ మరియు ప్రయాణికులు మలవిసర్జన చేస్తున్నారు. అందువలన దుర్వాసన రావడంతో అటు వెళ్లాలన్న చిరాకు వేస్తుంది. అధికారులు స్పందించి అభివృద్ధికి తోడ్పడితే చాలా బాగుంటుంది..



**ఎస్.. కరుణాకర్.**
**సాయి యశ్వంత్ మెడికల్స్.. ములకలచెరువు**

# ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

- కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా శస్త్ర చికిత్సలు - రాయచోటి చరిత్రలో ఎన్నడూ జరగని చికిత్స - వైద్య బృందంపై ప్రశంసల జల్లు





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. బుధవారం నాడు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంఓ డాక్టర్ బండారు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం నూలివీడుకు చెందిన శృతి గత 15 రోజుల కిందట రెండవ కాన్పు కోసం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగిందన్నారు. సాధారణ కాన్పు అనంతరం గైనకాలజిస్టు డాక్టర్ జీనత్ బేగం మరోక సమస్యను గుర్తించారన్నారు. రోగికి మల మార్గం, యోని మార్గం కలసిపోయి ఉన్నదన్నారు. ఈ సమస్యను పెషంట్ కు అడుగగా ఈ సమస్య నా మొదటి కాన్పు నుంచి ఉన్నదని పలు ఆసుపత్రులలో చూపించిన ఫలితం లేదు అన్నారు. ఈ సమస్యను డాక్టర్ జీనత్ బేగం సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అనంతరం డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ పేషంట్ ను పరీక్షించి ఆపరేషన్ చేయాలని సూచించారు. అనంతరం రోగి, రోగి బంధువులు అనుమతి మేరకు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆపరేషన్ చేసేందుకు సమ్మతించారు. అనస్టీషీయ డాక్టర్ వెంకట శివ, స్టాఫ్ నర్సులు నాగలక్ష్మీ, సునంతలు సుమారు 3 గంటల పాటు శ్రమించి ఆపరేషన్ చేసి మలము మార్గం, యోని మార్గం సపరేట్ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రోగికి ఎలాంటి సమస్య లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై నమ్మకం ఉంచి ఆపరేషన్ చేయించుకున్న రోగికి, రోగి బంధువులకు ధన్యవాదాదాలు తెలిపారు. అంతే కాకుండా ఆపరేషన్ థియేటర్ స్టాఫ్ కూడా బాగా సహకరించారని వాళ్లకు కూడా ధన్యవాదాలు తెలిపారు. అంతే ఆకుండా పెద్ద ఆపరేషన్ చేయడానికి అనుమతి ఇచ్చిన ఆసుపత్రి అడ్మినిస్టేషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ బండారు కిరణ్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులలో చేయాల్సిన కష్టతరమైన ఆపరేషన్లు మన రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. ఈ ఆపరేషన్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్క డాక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆరోగ్య శ్రీలో అప్రూవల్ కాకపోయిన కూడా ఎన్నో ఆపరేషన్లు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ ఆపరేషన్ రాయచోటి చరిత్రలో నిలిచిపోయే ఆపరేషన్ అని చెప్పవచ్చును. ఇంత వరకు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్ చేయడం ప్రప్రథమం. ఈ విధంగా ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్లు జరుగుతుంటే ప్రజల్లో కూడా ఆసుపత్రిపై, డాక్టర్లపై మంచి అభిప్రాయం ఏర్ప డుతున్నదని చెప్పవచ్చును.అనంతరంఅనస్తీషియాడాక్టర్ వెంకట శివ మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులలో ఇదే ఆపరేషన్ చేయాలంటే లక్ష రూపాయల వరకు బిల్లు తీసుకుంటారన్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సలు జరగడం చాలా సంతోషంగా ఉం దన్నారు. ముందుగా రోగిని డాక్టర్ జీనత్ బేగం, డాక్టర్ కోటేశ్వరిలు పరిక్షించి డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ దృష్టికి తీసుకొని వచ్చారని, అనంతరం డ క్టర్ లక్ష్మీ ప్రసాద్ రోగిని పరీక్షించి ఆపరేషన్ చేయాలని సూచిం చారు.ఆపరేషన్విజయవంతంచేసినందుకుప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సర్జికల్ వార్డు నర్సుల కృషి ఆయోఘం అన్నారు.

వైద్య బృందంపై ప్రశ్నంసల జల్లులు...రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యంత అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ పై పలువురు ప్రశ్నంసల జల్లు కురిపిస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు డ్యూటికి వచ్చామా రోగులను చూశామా టైం అయిపోయిందా అని వెళ్లిపోతుంటారు. కానీ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలోని సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ అరుదైన శస్త్ర చికిత్సలు చేయడంలో నిష్ణాతులు. ఈ విధంగా అరుదైన శాస్త్ర చికిత్సలు చేయడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరుగుతుంది. అరుదైన శస్త్ర చికిత్సలు చేసిన డాక్టర్లను పలువురు అభినందించారు. ముఖ్యంగా రోగి బంధువులు డాక్టర్లపై ప్రశంసల జల్లు కురిపించి ఆనందం వ్యక్తం చేశారు.

## వెలుగు పాఠశాలలో నారాయణ కళాశాల విజయోత్సవ సంబరాలు

- దివ్యాంగులు,వయో వృద్ధులకు స్నాక్స్ పంపిణీ






**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** ఇటీవల ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మదనపల్లి పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థిని జి.నివేదిత ఎంపీసీ గ్రూపు నందు 470 మార్కులకుగాను 466 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది.అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడంతో పాటు 94 శాతం ఉత్తీర్ణతతో పట్టణంలో అగ్రగామి సంస్థగా నిలిచింది.ఈ నేపథ్యంలో బుధవారం అమ్మచెరు వుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాలలో నారాయణ కళాశాల డీజీఎం కొండలరావు,కోర్ డీన్ ఏఎస్ఆర్,క్లస్టర్ ప్రిన్సిపాల్ ఏ.తారక రామ నాయుడు,ప్రిన్సిపాల్ పి.సురేష్,ఏజీఎం బాలకృష్ణ మరియు విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ప్రతి ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వంగా ఉందన్నారు.ఇందుకు కృషి చేసిన అధ్యాపకులు,సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా 466 మార్కులతో జి.నివేదిత జిల్లాలో మొదటి స్థానంలో నిలిచి చరిత్ర సృష్టించిం దన్నారు.ఈ సంబరాలను వెలుగు పాఠశాల సెక్రెటరీ ఉదయ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,వెలుగు సిబ్బంది,చిన్నారులు,వృద్ధుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.అదేవిధంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి మొదటి సంవత్సరం ఎంపీసీలో 466 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన జి.నివేదితకు రూ.10 వేలు ఆర్థికసాయం అందజేసి భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం వృద్ధులు,దివ్యాంగులకు స్నాక్స్ పంచిపెట్టారు.

## కోదండరామస్వామి గ్రామోత్సవంకు యల్లటూరు విరాళం



**నందలూరు,మేజర్ న్యూస్ :** రాజంపేట నియో జకవర్గం, నందలూరు మండలం అరవపల్లి గ్రౌండ్ దగ్గర వెలసిన శ్రీ కోదం డరామ స్వామి గ్రామోత్సవం సందర్భంగా కార్యనిర్వాహకుల కోరిక మేరకు జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు విరాళం ప్రకటించారు నిర్వాహకుల ఆహ్వానం మేరకు గ్రామో త్సవంలో జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు పూజా కార్యక్ర మాలలో పాల్గొని విరాళాన్ని గ్రామ నిర్వా హకులకు అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, తాటి సుబ్బ రాయుడు,తోట శివశంకర్ , టివి5 హరి, గ్రామస్తులు కుమార్, మధు, రాము , రామకృష్ణ , రవి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యాన కళాశాలలో ప్లేస్ మెంట్ ఇంటర్వ్యూలు




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని అనం తరాజుపేట ఉద్యాన కళాశాల విద్యార్థులకు ప్లేస్మెంట్ ఇంటర్వ్యూలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి చిట్వేలుకు చెందిన కెఎస్సి ఫాం కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి వెంకటేష్ టెక్నికల్ ఆఫీసర్ తేజ లు విద్యార్థులకు ఇంట ర్వ్యూలను నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి విద్యార్థులు 21 మంది విద్యార్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజరైనట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిటి శ్రీనివాస్, ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ రమ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు

**నందలూరు,మేజర్ న్యూస్:** అరవ పల్లె లో విశ్రాంత రైల్వే ఉద్యోగి రైల్వే భారత్ స్కౌట్ గ్రూప్ కమిషనర్ కమల్ భాష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ జంబు సూర్యనారాయణప్రారంభించారు. బుధవా రం కమల్ భాష ఆధ్వర్యంలో తొలిరోజు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా సర్పంచ్ జంబు సూరనారాయణ మాట్లాడుతూ రైల్వే ద్వారా ఉన్నత సేవలు అందించి పదవి విరమణ పొందినా కూడా ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పం ఎంతో గొప్పదన్నారు. ఇలా ప్రతి ఒక్కరు తమ వంతు ప్రజా సేవలు చేయాలనీ అన్నారు. ప్రజలకు చల్లటి త్రాగునీటిని అందుబాటులో ఉంచడంగొప్పవిషయంఅన్నారు.ఈ కార్యక్ర మంలోఅరవపల్లెసాధికానా అధ్యక్షులు మహ బూబ్ బాషా గుండ్లూరు మాజీ నీటి సంఘం అధ్యక్షులు ముమ్మడి వేణుగోపాల్ రెడ్డి తెలు గుదేశం నాయకులు షేక్ మౌలానా పల్లెనాగ య్యకానకుర్తివెంకటయ్య ఆంజనే యులు గురుప్రసాద్ గ్రామస్తులు వెంకటేశు గం గిరెడ్డిఎలుమలైమాబాషాప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం

స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ సురేష్ బాబు



**సిద్దవటం మేజర్‌న్యూస్** : ప్రజా భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ సురేష్ బాబు సూచించారు. సిద్దవటం వెలుగు కార్యాలయంలో బుధవారం డ్వాక్రా మహిళలకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని టక్కోలు, మాచుపల్లిలోని రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం మనం తినే ఆహారమంతా విష పూరితమేనన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల ఆరోగ్యవంతంగా ఉండవచ్చునన్నారు. ప్రకృతి వ్యవసాయం పై మహిళా సమాఖ్యలతో బాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. రైతు సాధికార సంస్థ స్వయం సహాయక సంఘాలు మరియు గ్రామైక్య సంఘాలతో సంప్రదించి ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేస్తోందన్నారు. రైతుసాధికార సంస్థ గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను సమర్ధవంతముగా అమలు చేసే రైతులను "కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ (సీఆర్పీ)" లుగా తీసుకొని వారి ద్వారా అమలు చేయటం జరుగుతున్నది. సీఆర్పీ లలో 50 శాతం కంటే ఎక్కువ మంది ఎస్.హెచ్.జీ ల నుండి వచ్చిన మహిళా రైతులే మరియు వీరిలో ఎక్కువ మంది ఎస్.హెచ్.జీ లీడర్లు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.వి ప్రవీణ్, అదనపు ప్రాజెక్ట్ మేనేజర్ వసంత కుమారి, బద్వేలు వ్యవసాయ సహాయ సంచాలకులు నాగరాజు, మండల వ్యవసాయశాఖ అధికారి రమేష్ రెడ్డి, ఏపిఎం సుజాత, మండల సమాఖ్య అధ్యక్షులు, విఓఏ లు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీపాలేటి గంగమ్మ విగ్రహ ప్రతిష్ట



– పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు,గ్రామస్తులు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లె మండలం చిప్పిలి గ్రామసమీపంలో ఉన్న శ్రీపాలేటి గంగమ్మ ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట వేడుకలను మూడురోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఇందులో భాగంగా సోమవారం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా బుధవారం పెద్దఎత్తున ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈనేపథ్యంలో శివనగర్ కు చెందిన చికెన్ సెంటర్ నిర్వాహకులు పీటీ ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.ముఖ్యంగా చిప్పిలి చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో హాజరై విగ్రహ ప్రతిష్ట వేడుకలను తిలకించి,అమ్మవారి సేవలో పాల్గొన్నారు.అమ్మవారికి మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుక మూడురోజుల పాటు వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎన్.విశ్వనాథరెడ్డి,కమిటీ సభ్యులు పసుపులేటి వరప్రసాద్, మల్లికార్జునరెడ్డి, జయరామిరెడ్డి, కృష్ణారెడ్డి ,బయ్యారెడ్డి, రవి,బండి అమర, శ్రీనివాసులు,చిప్పిలి గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సబ్ కలెక్టర్,డీఎస్పీలను కలిసిన డిసిసి మహిళా ప్రెసిడెంట్ నిగార్ సుల్తానా





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె నూతన డీయస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.మహేంద్రను మరియు మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ లను బుధవారం అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిగార్ సుల్తానా మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణా రెడ్డి,లత,శిరీషా,రమణలతో కలసి ఈసందర్భంగాఆమె మాట్లాడుతూ మదనపల్లి పట్టణం డివిజన్ పరిధిలో యువ అధికారులు ప్రజలకు ఉత్తమ సేవలను అందించి మదనపల్లి పేరును మరింతగా ఇనుమడింపచేయాలని ఆకాంక్షించారు.ప్రశాంత వాతావరణానికి మారుపేరైన మదనపల్లి నూతన డీఎస్పీగా సబ్ కలెక్టరుగా యువ ఐఏఎస్ ఐపియస్ అధికారులు కావడం పట్ల ప్రజలకు సత్వర సేవలు అందుతాయని అభిప్రాయపడ్డారు.డివిజన్ కేంద్రమైన మదనపల్లిలో వాహనాల వినియోగం పెరగడంతో ట్రాఫిక్ సమస్య ఇబ్బందిగా మారిందన్నారు.అంతే కాకుండా శివారు ప్రాంతాలు విస్తరించడంతో అసాంఘిక కార్యక్రమాలు పెరుగుతున్నాయన్నారు.వీటిపై డియస్పి ప్రత్యేక శ్రద్ధచూపడంతోపాటు సమస్యల పరిష్కారానికి నాణ్యమైన అభివృద్ధి పనులు పూర్తి చేయడంలోను సబ్ కలెక్టర్లు ప్రజల హృదయాలను చూరగొనాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించాలి



జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విద్యతోపాటు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో వాటిని సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్ నందలి తన ఛాంబర్ లో పీలేరు శ్రీ చైతన్య విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రాండ్ ప్రైజ్ (లాప్ టాప్) టాబ్ ,మరియు ఫస్ట్ ప్రైజ్ తో పాటు గోల్డ్ మెడల్స్ సాధించిన పీలేరు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులను కలెక్టరు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా విద్యా ర్థులందరికి వారు సాధించిన ల్యాప్ టాప్, ట్యాబ్, గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్లను బహుకరించి అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, ఆర్ఐ శ్రీధర్, ప్రిన్సిపాల్‌సుమన్‌గౌడ్,అకడమిక్ కోఆర్డినేటర్ రవికుమార్, డీన్ జానకిరామ్, ప్రైమరీ ఇంచార్జి సునంద తదితరులు పాల్గొన్నారు.



# విపత్కర పరిస్థితులలో మహిళలకి శక్తి యాప్ శ్రీరామరక్ష

– శక్తి టీమ్ ఇంచార్జ్ ఎస్.ఐ గాయత్రి వెల్లడి





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విపత్కర పరిస్థితులలో మహిళలు, యువ తులకి శక్తి యాప్ రక్షణ కల్పిస్తుందని శక్తి టీమ్ ఇంచార్జ్ ఎస్.ఐ గాయత్రి పేర్కొన్నారు. బుధవారం శక్తి బృందం సిబ్బందితో కలిసి చైతన్య నర్సింగ్ కళాశాల యందు విద్యార్థునులకు ఈవ్ టిసింగ్,ర్యాగింగ్,బాల్య వివాహాల వల్ల కలుగు నష్టాల గురించి వివరించి వాటి నుంచి శక్తి యాప్ ద్వారా ఎలా రక్షణ పొందలో వివరించడం జరిగింది.ప్రస్తుతం సమాజంలో మహిళలు, యువతులపై అఘాత్యాలకి పాల్పడుతున్నారని,వాటిని నివారించడానికి ప్రభుత్వం ఈ యాపుని తీసుకొచ్చిందన్నారు.కావున కళాశాల విద్యార్థినులు అందరూ తమ మొబైల్ నందు ఈ యాప్ కలిగి ఉండాలన్నారు.అదేవిధంగా ఎవరైనా ఆకతాయిలు మిమ్మల్ని వేధించినా, అల్లరి చేసినా మా దృష్టికి తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త కందుకూరి వీరేశిలింగం పంతులు

– మండల విద్యాశాఖ అధికారులు రెడ్డి శేఖర్,భీమేశ్వరచారి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** కందుకూరి వీరేశిలింగం పంతులు గొప్ప సంఘసంస్కర్త, రచయిత,మొట్ట మొదటి వితంతు పునర్వివాహాన్ని ఆంధ్రప్రదేశ్ నందు జరిపించిన సంస్కరణ శీలి అని మండల విద్యాశాఖ అధికారులు రెడ్డి శేఖర్, భీమేశ్వరచారిలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎం.ఆర్.సీలో కందుకూరి వీరేశిలింగం పంతులు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధం,సతీసహగమన నిషేధం,స్త్రీ విద్య ప్రోత్సాహం, అంటరానితనంనిర్మూలన మొదలగు సంఘంలో ఉన్నటు వంటి మూఢాచారాలను నిర్మూలించుటకు తన రచనల ద్వారా తన ప్రసంగాల ద్వారా కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చేత దక్షిణ భారతదేశ ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కీర్తి గడించిన సంస్కరణ యోధుడు,తన యావదాస్తిని సంస్కరణలకు ఉపయోగపడే విధంగా దానం చేసినఆ మహనీయున్ని అందరూ స్మరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అందలేదంటూ మహిళలు నిరసన



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బీసీ కాలనీలో కొన్ని కుటుంబాలకు రేషన్ బియ్యం సకాలంలో ఇవ్వడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం పలువురు మహిళలు మాట్లాడుతూ రేషన్ బియ్యం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిస్తే,రేషన్ బియ్యం లోడ్ తక్కువగా వచ్చిందని,ప్రభుత్వం ఇచ్చిన రేషన్ బియ్యం సరఫరా చేసామని,ఈనెల ఇవ్వడానికి రేషన్ బియ్యం లేదని,మీకు రేపు నెల ఇస్తామని చెప్తున్నారన్నారు.కూలీలు చేసుకునే జీవనం సాగించే మేము రేషన్ బియ్యం ఇవ్వకపోతే ఏం తినాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు కనీసం ఈ విషయంపై స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు.ఓవైపు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అంటూ గొప్పలు చెబుతున్నా,ఏ ఒక్క పథకం సకాలంలో అందించని లేని ప్రభుత్వం.దీనికి తోడు ప్రస్తుతం రేషన్ బియ్యం సైతం పంపిణీ చేయడంలో అధికారులు,కూటమి నాయకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శిస్తున్నారు.తక్షణమే జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించి రేషన్ బియ్యం లబ్ధిదారులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రైల్వే కోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా పగడాల వరలక్ష్మి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ఎట్టకేలకు జనసేనకు చెందిన మహిళ కు దక్కింది. గత కొంతకాలంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి పై ఉత్కంఠ భరితంగా ఎవరికి ఇస్తారోనని ఇటు తెలుగుదేశం పార్టీ అటు జనసేన పార్టీల వారిలో ఉత్కంఠత నెలకోంది. మొదటిగా బీసీ వర్గానికి చెందిన వై కోట ప్రాంత నివాసి అయినకమతంనాగరాజ,మొదట నుండి ప్రయత్నించగా అదే కోవలో క్షత్రియ సంఘానికి చెందిన రవికుమార్ రాజు, వెంకటేశ్వరరాజులు ముమ్మరంగా ప్రయత్నం చేశారు. కానీ రాష్ట్ర రాజధాని నుండి పిలుపు రావడంతో ఎట్టకేలకు జనసేన మహిళైన పగడాల వరలక్ష్మికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కింది.

## గ్రామీణ ప్రాంత సమస్యల పరిష్కారానికే పల్లెకి పోదాం

– బిజెపి మండల రూరల్ -1 అధ్యక్షులు టి.వెంకటరమణా రెడ్డి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యల పరిష్కారమే పల్లెకు పోదాం కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని భారతీయ జనతా పార్టీ మదనపల్లి మండల రూరల్ -1 అధ్యక్షులు తరిగొండ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పల్లెకి పోదాం కార్యక్రమంలో భాగంగా కోళ్లబైలు పంచాయితీలోని ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలని బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు.అదేవిధంగా పంచాయతీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛభారత్ కార్యక్రమం లో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అభివృద్ధిలో వికసిస్తోందని కొనియాడారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రూరల్ కమిటీ సభ్యులు దేవా,శ్రీకాంత్, గంధర్వ రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.



## పాలకొండలో అరుదైన వన్యప్రాణులు

కెమెరాల్లో చిక్కిన అరుదైన పాలకొండ వన్యప్రాణులు





**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కడప ఫారెస్ట్ రేంజ్ పరిధి పాలకొండ అటవీ ప్రాంతంలో అరుదైన వన్యప్రాణులు ఫారెస్ట్ అధికారులు అమర్చిన కెమెరాల్లో చిక్కినాయి మండలంలోని కడప ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కనుములోపల్లి, భాకరాపేట, కేజీ కొండ మామిళ్ళపల్లి, మద్దిమడుగు అటవీ ప్రాంతాలైన, టైగర్ కారడాన్ ఫారెస్ట్ బీట్ లలో అరుదైన వన్యప్రాణులు సీసీ కెమెరాల్లో పొడదుప్పి, ముళ్ళ పంది, నెమలి,వెలుగుబంటి,మొదలగువన్యప్రాణులుపాలకొండలో అరుదైనవన్యప్రాణులుపచ్చని ఆహ్లాదమైన ప్రదేశంలో సంచరిస్తున్నాయి ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ బుధవారం మాట్లాడుతూ సిద్ధవటం మండలంలోని పాలకొండ దట్టమైన అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కోసం దహ దార్తి తీర్చడానికి భాకరాపేట, కనుము లోపల్లి మద్దిమడుగు అటవీ ప్రాంతాలలో నీటి కుంటలు ఏర్పాటు చేశామని వన్యప్రాణుల సంరక్షణ కొరకై ప్రతి ఒక్కరూ తోడ్పడాలని రాత్రి వేళలో కడప చెన్నై జాతీయ రహదారి సిద్ధవటం మండలంలోని జె ఎం ఏ కాలేజ్ సమీపము నుండి మాధవరం సమీపం వరకు వన్యప్రాణుల కదలికపై ప్రత్యేక దృష్టి పెట్టామని వేసివిని దృష్టిలో పెట్టుకుని వన్యప్రాణులు గ్రామాల్లో సంచరిస్తే మాకు సమాచారం తెలపాలని అటవీ సంపద సంరక్షణ వన్యప్రాణుల మనుగడకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన అన్నారు.





## రైతులకు జీవ శిలీంద్రా,బ్యాక్టీరియాపై అవగాహన



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలం వంటి తాటిపల్లి గ్రామంలో గ్రామీణ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఎస్ రాజంపేట గ్రామంలో ఈరోజు రైతులకు జీవ శిలీంద్రాల మరియు జీవ జన్య బ్యాక్టీరియా యొక్క ప్రాముఖ్యత మరియు ఉపయోగాల గురించి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ విశ్వవిద్యాలయం, తిరుపతి విద్యార్థులు రైతులకు వివరించడం జరిగినది.జీవ శిలింద్రాలు అయినటువంటి ట్రైకోడెర్మా విరిడి మరియు బ్యాక్టీరియా సూడోమోనస్ రైతులు ఉపయోగించడం ద్వారామట్టిలో ఉన్నటువంటి హానికరమైన బ్యాక్టీరియా, శిలీంద్రాలను నశింపజేస్తాయి తద్వారా పంటలకు ఆశించే తెగుళ్లు తగ్గుతాయి. జీవ శిలింద్రాలతో విత్తన శుద్ధి రైతులు తప్పనిసరిగా చేసుకోవాలి.విత్తన శుద్ధి చేసుకునే విధానం: 1.10 గ్రాముల ట్రైకోడెర్మ విరిడిని ఒక కిలో విత్తనంతో కలిపి వాడాలి2. 1కిలో ట్రైకోడెర్మవిరిడీని 100 కిలోల పశువుల ఎరువులతో కలిపి కల్చర్ తయారు చేసుకుని ఎకరా భూమిలో చల్లుకోవాలి.3. వరి పంటలో నారుమడిని ప్రధాన పొలంలో నాటే ముందు 10 నుండి 15 నిమిషాలు ట్రైకోడెర్మా విరిడి నీటిలో వరి నాట్లను వేర్లు తడిచేలా ముంచి తర్వాత నాటుకోవాలి. గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమంలో భాగంగా పంటలుకు ఆశించే తెగులు మరియు కీటకాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. జీవ శిలింద్రాల ,బ్యాక్టీరియా గురించి కూడా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామ సహాయ వ్యవసాయ సహాయకులు ప్రేమ్ పాల్గొనడం జరిగింది.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు అర్హులైన వారు ఓబీఎంఎంఎస్ సైట్ నందు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో దిలీప్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 నుండి 50 సంవత్సరాల మధ్య వయసు గలవారు క్యాస్ట్ సర్టిఫికెట్,రేషన్ కార్డు మరియు సెక్టారుకు సంబంధించిన అర్హతల సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.మే 10,2025 దరఖాస్తుకుచివరితేదీఅనితెలిపారు.సెక్టార్లకు సంబంధించిన స్కీములుఅర్హతల జాబితాను ఎంపీడీవో కార్యాలయము నందు అందుబాటులో ఉందన్నారు.మరిన్ని వివరాలుకుఎంపీడీవోకార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని మండలంలోని ఎస్సీలుసద్వినియోగంచేసుకోవాలని ఆయన తెలిపారు.

# అగ్నిప్రమాదాలపై ప్రజలకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన



– ఆకట్టుకొన్న అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు – హాజరైన జిల్లా అగ్నిమాపక అధికారి పి.అనిల్ కుమార్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అగ్నిమాపక వారోత్స వాలలో భాగంగా మూడవ రోజైన బుధవారం మదనపల్లి అగ్నిమాపక కేంద్రం నుండి ర్యాలీగా నిర్వహించడం జరిగిందని మదనపల్లి అగ్నిమాపక శాఖ అధికారి జి.శివప్ప స్పష్టం చేశారు.వేసవి కాలంలో అగ్ని ప్రమా దాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, అగ్నిమాపక కేంద్రం సిబ్బంది తమ వాహనాలతో ప్రదర్శన నిర్వహిస్తు ప్రజలకు కరపత్రాలు పంపిణి చేయడం జరిగింది.ఈ అవగాహన ప్రదర్శన ఫైర్ స్టేషన్ నుండి చిత్తూరు బస్టాండ్ సర్కిల్,టౌన్ బ్యాంక్ సర్కిల్ మీదుగా స్థానిక బెంగళూరు బస్టాండ్ సర్కిల్ వరకు ముందుకు సాగింది.బెంగళూరు బస్టాండ్ నందు అగ్ని ప్రమాదాలు వాటిని నియంత్రించడానికి అగ్నిమాపక సిబ్బంది వివిధ రకాల అగ్నిమాపక విన్యాసాలను ప్రజలకు చేసి చూపించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విపత్తు నిర్వహణ,అగ్నిమాపక అధికారి పి.అనిల్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాలుగా జరిగే అగ్ని ప్రమాదాలను విభిన్న పద్ధతుల్లో అదుపులోకి తీసుకు రావాల్సి ఉంటుందన్నారు.ఇందులో ఆయిల్, ప్లాస్టిక్, గ్యాస్, గోడౌన్స్,గృహాలు నందు జరిగే అదుపు చేయడానికి ఉపయోగించే పద్ధతులను ప్రజలకు సూచించారు.అలాగే అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే ఎటువంటి జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక శాఖ అధికారి జి.శివప్ప తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బందిపోలీస్ శాఖ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన అగ్నిమాపక విన్యాసాలు అబ్బురపరచడంతోపాటు ప్రజలను ఆకట్టుకున్నాయి.



## విద్యార్థులు చదువుతోపాటు ఆర్థిక అక్షరాస్యలపై అవగాహన కలిగి ఉండాలి




**రామాపురం మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు ఆర్థిక అక్షరాసత పైన అవగాహన పెంపొందించుకోవాలని ఎస్బిఐ లైఫ్ తిరుపతిరిటైర్డ్ మేనేజర్ నాగరాజు అన్నారు మండల పరిధిలోని బిట్స్ కళాశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్య పై ఆర్ హెచ్ జి బి ఎంఎంఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత ఎక్కువగా ఆన్లైన్ గేమ్స్ బెట్టింగులు ఆడుతూ ఆర్థిక అక్షరాస్యత లేక ఇష్టం వచ్చినట్లు తమ ఖాతాలోని డబ్బులను వృధా చేస్తు మోసపోతున్నారన్నారు మరి కొంతమంది తమ జీవితాల్లోనే నాశనం చేసుకుంటున్నారని అన్నారు బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వ భీమా సౌకరా ్యలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఎస్బిఐ ఎల్టీఎం ఆంజ నేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఖాతాలకు నామిని ఆధార్ పాన్ కార్డు మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకోవాలన్నారు తమ ఖాతాలు వివరాలను ఎవరు తెలియకుండా గోప్యంగా ఉంచుకోవాలన్నారు కళాజాతబృందంతోపాటలురూపంలోమ్యాజిక్ రూపంలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో ఆర్ హెచ్ జి బి ఏం ఎస్ ఎస్ సంస్థ ప్రతినిధులు జె రాచ రాయుడు కే వెంకటేష్ ఎం వెంకటయ్య కె నాగవేణి తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు రైలు కింద పడి వ్యక్తి మృతి



**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్:** గుండ్లురూ సమీపంలో రైలు పట్టాల వద్ద సుమారు 45 నుంచి 50 సంవత్సరంల వయస్సు గల గుర్తుతెలియని మగ మనిషి ప్రమాదవశాత్తు రైళ్లు నుండి జారిపడి చనిపోయినట్టు రైల్వే పోలీసులు తెలిపారు. చనిపోయిన వ్యక్తి చామన చాయ రంగు తెల్లటిచొక్కా,గుండ్రనిముఖము,నల్లటివెంట్రుకలు, నల్లటి గడ్డము కలదు ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది నెంబర్ కి ఫోన్ చేయగలరు రైల్వే పోలీసులు తెలిపారు. 9885753379/ 996312633, రేణిగుంట రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వసంతోత్సవం



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఓబులవారి పల్లి మండలం బొమ్మరంలో నాలుగువేల సంవత్సరాలు గల అభయ ఆంజనేయస్వామి శ్రీరామనవమి చివరి రోజున ఎంతో అంగరంగ వైభవంగా స్వామి వారికి విశేషమైన పూజలు నిర్వహించడం జరిగినది, అనంతరం ఈరోజు వసంతోత్సవంలో భాగంగా బొమ్మవరం గ్రామ ప్రజలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినదని ఆలయ పెద్దలు తెలపడం జరిగినది. ఈ గ్రామంలో అతి పురాతమైన ఆంజనేయ స్వామి 4వేల సంవత్సరాల చరిత్ర కలిగిన అభయ ఆంజనేయ స్వామి మహిమ గలిగిన స్వామిగా ఇక్కడి వారి నమ్మకం కోరిన కోరికలు తీర్చే స్వామి వారు. ఈ గుడిలో లక్ష తమలపాకులతో కూడా అభిషేకం నిర్వహించడం జరిగినది, మరియు పుష్ప యాగం కూడా చేయడం జరిగినది ఈ గుడి ఆలయ పూజారి బొమ్మల రాజు సుబ్బరాజు స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలన్నీ నిర్వహించడం జరిగినది.

# మున్సిపల్ కార్మికుల రెండవ రోజు నిరసన

– 62 ఏళ్ల తర్వాత రిటైర్మెంట్ కల్పించాలని డిమాండ్




**రాజంపేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు సిఐటియు మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో రాజంపేట మున్సిపల్ ఆఫీస్ వద్ద డిమాండ్ల పరిష్కారం కోసం రెండవ రోజు నిరసన కొనసాగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా ఆప్కాస్‌లో పనిచేస్తున్న కార్మికులకు కొత్త ప్రభుత్వం కాంట్రాక్ట్ విధానాన్ని కొనసాగించాలని నిర్ణయించడం అన్యాయమన్నారు. దీనివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొత్తగా60సంవత్సరాలు దాటిన కార్మికులను తొలగించాలనే నిర్ణయం దుర్మార్గమని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికులు చేసే పనులు ఎంతోకష్టమైనవని,వారిని వట్టి చేతులతో ఇంటికి పంపిస్తే జీవనోపాధి కష్టమవుతుందని ఇంతే కాకుండా తొలగించాలనుకుంటే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం మరియు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోమున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణ, జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి, రాజంపేట మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రసాదు, ప్రమీలమ్మ, రమణమ్మ, రెడ్డయ్య, కోటయ్య, జి. రమణ, కోదండమ్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం

**కలికిరి మేజర్‌న్యూస్:** పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఎం ఎల్ హెచ్ వో నాగరాణి అన్నారు. స్థానిక మం డల కేంద్రంలో బుధవారం కలికిరి 3 అంగ న్వాడి సెంటర్ నందు అంగన్వాడి వర్కర్లు ఉపాధ్యాయురాలు జీనత్ బిల ఆధ్వర్యంలో పోషకాహార పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు చిన్న పిల్లల తల్లులకు , పాలు, గుడ్లు, ఆకుకూరలు లాంటి పోషక ఆహారాలు ఎంతోఅవసరమనిఅన్నారు. అంతేకా కుండా అంగన్వాడి కేంద్రాలలో గర్భవతు లకు బాలింతలకు చిన్న పిల్లలకు పాలు గుడ్లు తోపాటు బాలామృతం ఖర్జూరం, చిక్కిలు లాంటిపోషకఆహారాలపదార్థాలను ఇవ్వడం జరుగుతుందనిఅన్నారు. అదే విధంగా రకరకాల కూరగాయలతో ఐసిడిఎస్ సింబల్ ను వేసి ఘనంగా పోషక ఆహార పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.కార్యక్రమంలోగర్భవతులు బాలింత లు పిల్లల తల్లులు చిన్నపిల్లలు పాల్గొన్నారు.



## అరటి పంటలకు నష్ట పరిహారం రైతులకు త్వరగా చేరేనా ?

రైతుల్లో తీవ్రంగా అనుమానాలే ?

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజ కవర్గంలో గత వారం రోజుల క్రితం , గత రాత్రి వీచిన పెనుగాలు లకు నియోజకవర్గంలో భారీగా అరటిపంటకు నష్టం వాటిల్లిందని రైల్వే కోడూరు మండలానికి చెందిన పలువురు అరటి రైతులు ఆవేదన చెందారు. ముఖ్యంగా గత పది రోజుల క్రితం పెనుగాలులకు నియోజకవర్గంలోని కొన్ని మండలాలలో భారీగా అరటిపంట నష్టం వాటిలిందని అయితే సంబంధిత ఉద్యాన శాఖ అధికారులు నివేదికలు వేగవంతంగాతెప్పించిప్రభుత్వానికిఅందజేశారు. అయితే ఇప్పటివరకు రైతులకు ఏ ఒక్క నష్టపరిహారం అందలేదని కూడా ఆరోపణలు రైతుల్లో వున్నాయి. ముఖ్యంగా అప్పులు చేసుకుని రైల్వేకోడూరు నియో జకవర్గంలో అరటిపంటను పండించడం రైతులకు ఈ దపా అప్పుల నుండి బయటపడతామని ఊహల్లో ఉండగానే ప్రకృతి ఒక్కసారిగా అరటిరైతులపై ఉగ్రరూపం దాల్చడంతో రైతుల పెట్టుకున్న ఆశలుగానే మిగిలిపోయాయి అని రైతులు బోరున విలపిస్తున్నారు. ముఖ్యంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కొత్త ప్రభుత్వం రైతులపై ప్రేమతో నష్టపరిహారాన్ని అందించకుంటే అరటి రైతులు ఆత్మహత్యలకు అవకాశం మెండుగా ఉందని రైతన్నలు ఆరోపిస్తున్నారు.



# కరువు గడ్డపై మెరిసిన విద్యా కుసుమం..



**తంబళ్లపల్లె. మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గానికి కరువు ప్రాంతంగా ప్రసిద్ధికెక్కింది. అయితే ఈ కరువు ప్రాంతంలో సరస్వతీ పుత్రులకు కొదవలేదు. ప్రతి యేటా టెన్త్ తో పాటు ఇంటర్మీడియట్ పరీక్షల్లో బాల బాలికలు తమ ప్రతిభతో ఉత్తమ మార్కులు సాధించడం పరిపాటి. ఈ కోవలో ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో అన్నమయ్య జిల్లా సరిహద్దులోని తంబళ్లపల్లె మండలం ఆర్ఎన్ తాండ పంచాయతీ ఎద్దులవారికోట కు చెందిన ఓ బాలిక ఇంటర్మీడియట్ లో అసమాన్య ప్రతిభ కనబరిచి ఇంటర్మీడియట్ లో 470/463 మార్కులు సాధించి రికార్డు సృష్టించింది. వివరాల్లోకెళితే ఎద్దులవారికోట కు చెందిన ఓ మధ్య తరగతి రైతు బోటి కింద శ్రీనివాసులు, నాగవేణి దంపతుల కుమార్తె మేఘన గత ఏడాది తంబళ్లపల్లె కస్తూరిబా పాఠశాలలో చదివి టెన్త్ లో ప్రథమ స్థానంలో నిలవగా నేడు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సైతం తిరుపతి ఎన్నార్ై కాలేజీలో ఎంపీసీ గ్రూపులో 463 మార్కులు సాధించింది. మేఘన నిరుపేద మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టినా చదువులో ఏనాడు అశ్రద్ధ చూపక కస్తూరి పాఠశాలలో సైతం టెన్త్‌లో ప్రథమ స్థానంలో నిలిచి తంబళ్లపల్లె మండలానికి ఆదర్శంగా నిలిచింది. అదే ఒరవడి కొనసాగించి ఇంటర్మీడియట్‌లో సైతం తన సత్తాచాటి తంబళ్లపల్లెమండలానికి ఆదర్శంగా నిలవడం విశేషం. భవిష్యత్తులో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి నిరుపేదలకు సేవ చేయాలని ఆశిస్తున్నట్లు మేఘన విలేకరులకు తెలిపింది. మా కుమార్తె మేఘన మంచి మార్కులతో పాస్ కావడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో సైతం మేఘన చదువు కోసంమాదంపతులం కష్టపడి పని చేస్తామని ధీమాగా చెప్పారు. ఓ మారుమూల ప్రాంతం లో ఓ నిరుపేద రైతు కుటుంబంలో పుట్టి ప్రభుత్వపాఠశాలలోచదివితన ప్రతిభ తోరా ణించడంహర్షణీయమని మండలంలోని అధికారులు,ప్రజాప్రతినిధులు కొనియాడారు.

# రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్త ను కలిసిన డిఆర్‌యుసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** గుంతకల్ రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా తనిఖీల నిమిత్తం బుధవారం నాడు రాజంపేట రైల్వే స్టేషన్ నందు గుంతకల్ రైల్వే డి ఆర్ యు సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి కలిసి పుష్పగుచ్చంతో సత్కరించడం జరిగింది. రాజంపేట పార్సల్ ఆఫీస్ ఓపెన్ చేసి త్వరగా రైతులకుపండించినపంటలనుఎగుమతి కొరకు వినియోగించుకోవడానికి పరిష్కరించాలని డిఆర్ఎం ను కోరడం జరిగింది. రైల్వే డిఆర్ఎం సమస్యలపై సానుకూలంగా స్పందించడం జరిగింది. అంతేకాకుండా మరికొన్ని రైల్వే సమస్యల గురించి విన్నవించగావాటిపై కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని రైల్వే డిఆర్ఎమ్ కోరడం జరిగింది.



# రోడ్లపై చెత్త పారేస్తే కఠిన చర్యలు తప్పవు

గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని హోటల్, చికెన్, మటన్ దుకాణాలు, కిరాణా దుకాణాలు మరియు ప్లాస్టిక్ కవర్లు వినియోగించే వారు ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని, వారిపై కేసులు నమోదు చేస్తామని రైల్వేకోడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ లో భాగంగా ప్లాస్టిక్ రహిత భారతదేశం చేయాలని సంకల్పంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ జీ చేపట్టిన ఈ మహోన్నత కార్యక్రమంలో భాగంగా రైల్వే కోడూరు ను ప్లాస్టిక్ రహిత పంచాయతీగా తీర్చిద్దాలని కంకణం కట్టుకున్నామని ఇందులో భాగంగా ఎన్నో నెలలుగా దుకాణదారులకు నోటీసులు పంపించడం అలాగే కేసులు నమోదు చేయడం జరిగిందని అయినప్పటికీ ప్లాస్టిక్ వాడే వినియోగదారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఈసారి తనిఖీల లోప్లాస్టిక్ వినియోగిస్తున్నారని తెలిస్తే మాత్రం కచ్చితంగా ఎంతటి వారినైనా సరే వారిపై చట్టపరమైనచర్యలు తీసుకుంటా మని అలాగే కేసులు నమోదు చేస్తామని తెలి యజేశారు

# మూడోవ రోజు అగ్నిమాపకవారోత్సవాల

**పీలేరు మేజర్‌న్యూస్ :** అగ్నిమాపకవారోత్సవాల సందర్భంగా మూడవ రోజు బుధవారం పీలేరు టౌన్ తిరుపతి రోడ్ యందు గల కోడి హైట్ అపార్ట్మెంట్ నందు నివాసముంటున్న ప్రజలకు పీలేరు అగ్నిమాపక కేంద్రాదికారి షేక్ మస్తాన్ గారి ఆధ్వర్యంలో వివిధ రకాలైన అగ్ని ప్రమాదాల గురించి, వాటి నివారణ పద్ధతుల గురించి చెప్పి ప్రయోగాత్మకంగా చేసి చూపించడమైనది. ముఖ్యం గా వంట చేస్తున్నప్పుడు గ్యాస్, ఆయిల్, ఎలక్ట్రికల్ ఫైర్స్ జరిగినప్పుడు తమను తాము ఎలా కాపాడు కోవాలి అన్న అంశాల మీద వారికి అవగాహన కల్పించడమైనది,అపార్ట్మెంట్ నందు అగ్ని ప్రమాదం జరిగినపుడు అగ్ని ప్రమాద నుండి తప్పించుకోవడం, ప్రయోగాత్మకంగా చేసి చూపించి కరపత్రములు పంచడమైనది. ఏదయిన ప్రమాదం జరిగిన ఎడల అగ్నిమాపక కేంద్రమునకు సమాచారాము అందించాలని 101 మరియు08584244399,9963736587 నంబర్లు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో పీలేరు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యలపై అప్రమత్తంగా ఉండండి

ఎంపీడీవో సుధాకర్ రెడ్డి



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** తాగునీటి సమస్యలపై అప్రమత్తంగా ఉండి తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే ప్రస్తుతం జరుగుతున్న సర్వేలు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని తెలియజేశారు గ్రామాలలో ఎప్పటికప్పుడు పర్యటించి తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి సురేష్ బాబు కార్యదర్శులు పాల్గొన్నారు

# బిసి వసతి గృహల సమస్యల పరిష్కరానికి చొరవ చూపాలి

– రాష్ట్ర రెవెన్యూ,బిసి సంక్షేమ శాఖ మంత్రులకు వినతి

– విఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** బిసి సంక్షేమ వసతి గృహల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి,మౌలిక వసతులను త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ,బీసి సంక్షేమ శాఖల మంత్రులను వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పొదల నర్సింహులు కలసి వినతి పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు.బుధవారం రాష్ట్ర రాజధాని అమరావతి సచివాలయంలో రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను వారివారి ఛాంబర్లలో వేరువేరుగా కలవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పొదల నరసింహులు మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గం,డివిజన్ పరిధితోపాటు ఇతర ప్రాంతాల్లో గల బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు చదువుకోవటానికి,ఉండటానికి అనువైన వాతావరణం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మౌలిక సదుపాయాల,కొరత సమస్యలు తీవ్రత విద్యార్థుల ఫలితాలపైన ప్రభావం చూపే అవకాశం లేకపోలేదన్నారు. కావున రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం బీసీ హాస్టల్స్ నందు విద్యార్థులు చక్కగా చదువుకోటానికి మౌలిక సదుపాయాలతో ఆరోగ్య కరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.త్వరలో ప్రారంభం కానున్న విద్యా సంవత్సరానికి విద్యార్థులు బీసీహాస్టల్స్‌నందుచక్కగా చదువుకునే వాతావరణాన్ని కల్పించాలని అందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పాల్గొన్నారు.

# నూతన డీఎస్పీ మహేంద్రను కలిసిన ఎస్.రెడ్డి సాహెబ్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని,శాంతి భద్రతలపట్ల కఠినంగా వ్యవహరించి మదనపల్లెలో మీముద్ర వుండాలని మదనపల్లె నూతన డీయస్పీ ఎస్.మహేంద్రను కలిసిన సందర్భంగా మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆకాంక్షించారు.మదనపల్లె డీయస్పీగామహేంద్రబాధ్యతలు స్వీకరించడం జరిగింది.గతంలో ఇక్కడ పనిచేస్తున్న డీయస్పీ దర్బార్ కొండయ్య నాయుడు సీఐడీకి బదిలీ అయిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో భీమవరం నుంచివచ్చిన నూతన డిఎస్పీ ఎస్.మహేంద్ర బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడమే కాకుండా శాంతి భద్రతలే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.అనంతరం డీఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ అందరి సహకారం పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతామని స్పష్టం చేశారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు

– సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి

**కలికిరి మేజర్‌న్యూస్:** మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని, వాహన చోదకులు ట్రాఫిక్‌నిబంధనలనుకచ్చితంగా పాటించాలని రెడ్డి శేఖర్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆటో డ్రైవర్లకు ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్లకు వాహనాలు ఇచ్చినచో వాహన యజమానిపై కేసు నమోదు చేయబడుతుందని, రెండోసారి అలా జరిగితే వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ భూషణ, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.



# రైతుల భూముల్లో పండ్ల తోటల పెంపకం కొరకు నేటి నుండి దరఖాస్తులు స్వీకరణ

**రామాపురం మేజర్‌న్యూస్:** 2025-26 ఆర్థిక సంవత్సరం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పళ్ళ తటల పెంపకం రైతుల నుండి దరఖాస్తులు గురువారం నుండి తీసుకొవడం జరుగుతుందని ఏపీవో పెంచలయ్య తెలిపారు. బుధవారం స్థానిక ఉపాధి హామీ పథక కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చిన్న సన్నకారు రైతులకు పండ్ల తోటలు పెంచుకునేందుకు ఈ అవకాశాన్ని కల్పిం చిందని రైతులు ఈనెల 30 తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు దరఖాస్తు చేయ రైతులు చిన్న, సన్నకారు రైతులు అయి ఉండాలి( దృవీకరణ) జాబ్ కార్డు కలిగి ఉండాలి.5 ఎకరాలు కంటే తక్కువ విస్తీర్ణం కలిగి ఉండాలి.స్థానిక మండలంలో భూమి కలిగి ఉండాలి. దరఖాస్తులు స్వీకరణ చివరి తేదీ 30/04/20256 స్టేప్ వాలిడేషన్ సర్టిఫికెట్ జతపరచాలి. వివరాలు కు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ లేదా మండల ఎపిఓని సంప్రదించాలని ఆయన తెలిపారు.

# బి.కొత్తకోటలో గాలివాన బీభత్సం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట పట్టణంలో బుధ వారం సాయంత్రం గాలివాన భీభత్సం సృష్టించింది.సాయంత్రం 6 గం టలకు అకస్మాత్తుగా ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం కురిసింది.గాలివాన ధాటికి చెట్లు నేలమట్టమయ్యాయి. మరో రెండు రోజులపాటు ఉరుములతో కూడిన వర్షాలు ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు సూచించారు.

# కన్నుల పండుగగా సీతా రాముల గ్రామోత్సవం





**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ అరవపల్లి గ్రౌండ్ వద్ద గల శ్రీ సీతారాముల వారి గ్రామోత్సవం కన్నుల పండుగగా బుధవారం నిర్వహించారు. ఉదయంఅభిషేకంతోప్రారంభమైనది.అనంతరంమధ్యాహ్నం ఒంటి గంట నుండి గ్రామ పుర వీధుల్లో సీతారాముల వారి రథం కన్నుల విందుగా , దారి పొడువునా మేళ తాళాలతో సందడిగా సాగింది. భక్తులు, ప్రజలు కోలాహలంగా భజనలు, కీర్తనలు తో అత్యంతం భక్తి పరవశంలో మునిగిపోయారు. జనసేన నాయకుడు యల్లటూరు శివ రామరాజు, టిడిపి నాయకులు సమ్మెట శివ ప్రసాద్, తాటి సుబ్బ రాయుడు గ్రామోత్సవం లో పాల్గొన్నారు. అరవపల్లి, ప్రధాన రహదారి గుండా గ్రామోత్సవం సాగింది. భారీగా బాణసంచా వెలుగుల్లో యువత, మహిళలు, పిల్లలు భారీగా ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుమార్,రవి, రాము, తిరుపాలు, అనిల్, అఖిల్, శివ, మధు, జ్యోతి, జతిన్ పాల్గొన్నారు.

# గిరిజనుల ఇండ్ల స్థలాల అక్రమాలను అరికట్టాలి

### దౌర్జన్యంగా చెట్లు తొలగించిన అగ్రవర్ణాలపై చర్యలు తీసుకోవాలి: సిఐటియు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరులో మండలం లోని రెడ్డివారి పల్లి పంచాయతీలో గుంజ నది బ్రిడ్జి దగ్గర్లో దాదాపు15 కుటుంబాలు గిరిజన యానాదులు కొన్ని సంవత్సరాలుగా అక్కడ నివసిస్తున్నారని సి హెచ్ చంద్రశేఖర్ అన్నారు. 573 సర్వే నెంబర్లు దర్శి శేషయ్య శెట్టి దగ్గర రెండు బిట్లు 105 అడుగులు పొడవు వెడల్పు మరొకటి 50 , 30 అడుగులు పొడవు వెడల్పుతో 1995లో అగ్రిమెంటు రాసి ఇచ్చారన్నారనీ ఆయన అన్నారు.గత 30 సంవత్సరాలుగా ఆ స్థలంలో టేకు మామిడి నిమ్మ తదితర చెట్లు వేసి సాగు చేసుకుంటున్నారని అన్నారు. మంగళవారం బాధితులు పనులకు పోయిన సందర్భంగా ఇండ్ల దగ్గర ఎవరూ లేని సమయంలో దర్శి శేషయ్య కుమారుడు శ్రీనివాసులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కూటమి నాయకులు అండతో జెసిపి తో చెట్లను మాకులను దౌర్జ న్యంగా ఏకపక్షంగా ఎటువంటి నోటీసులు లేకుండా తొలగించడం దుర్మార్గమని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. గిరిజనల్ని భయభ్రాంతులకు గురి చేశారని తక్షణం రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని జిల్లా సర్వేర్లతో సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎక్కడో నెంబర్ చూపి గుంజున నదిని ఆక్రమిస్తున్నారని రెవెన్యూ అధికారులు ప్రేక్షకపాత్రపోషి స్తున్నారని విమర్శించారు. రెడ్డివారి పల్లి బ్రిడ్జి వచ్చిన తర్వాత అక్కడ స్థలాలకు విలువ పెరగడంతో అక్రమంగా గుంజన నదిని కూడా కూడా ఆక్రమిస్తున్నారని వరదలప్పుడు వరదలు వస్తే ప్రాణం వ్యక్తం జరిగితే ఎవరు బాధ్యతలు ఇస్తారని ప్రశ్నించారు. గిరిజన యానాదులు స్థలాల లో సాగు చేసిన చెట్లు తొలగించి దౌర్జన్యాలకు పాల్పడిన ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.యానాదులకున్యాయంచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మిట్స్ కళాశాలలో జాతీయస్థాయి సింపోజియం




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్దు గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం వారు జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియంను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎస్.పూర్ణిమ,ఎం.వీ.పి,మైక్రోసాఫ్ట్ అజురే ఏ.ఐ,బెంగళూరు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న తాజా టెక్నాలిజీలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు.అందుకు మైక్రోసాఫ్ట్ స్టూడెంట్స్ క్లబ్ ద్వారా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, నాయకత్వ నైపుణ్యాలు, గ్లోబల్ టెక్నాలజీ ట్రెండ్స్‌పై అవగాహన పెంచుకోవడానికి వీలు కల్పించ వచ్చునని అన్నారు.విద్యార్థులు మైక్రోసాఫ్ట్ టూల్స్,క్లౌడ్ కంప్యూటింగ్ (అజుర్), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,డేటా సైన్స్ వంటి రంగాల్లో లోతైన జ్ఞానం పొందగలుగుతారు. ప్రాజెక్టులు, హ్యాకథాన్‌ల ద్వారా ప్రాక్టికల్ అనుభవాన్ని పొందటంతో పాటు,నాయకత్వ నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు.మైక్రోసాఫ్ట్ ప్రొఫెషనల్స్ ద్వారా మెంటోరింగ్, ఇంటర్న్‌షిప్ అవకాశాలు కూడా ఈ క్లబ్ ద్వారా అందుబాటులో ఉంటాయని,విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో టెక్నాలజీ రంగంలో ఎదగడానికి మైక్రోసాఫ్ట్ స్టూడెంట్స్ క్లబ్ గొప్ప మార్గదర్శిగా నిలుస్తుందన్నారు.ప్రతి విద్యార్థి జాబ్ కావాలంటే లెర్న్,అడాప్ట్,స్కిల్ చేంజింగ్ ఎబిలిటీ అనే మూడు క్వాలిటీలు తప్పనిసరని ఆమె అన్నారు.ప్రాంప్ట్ కంప్యూటింగ్ స్కిల్స్ పై శ్రద్ధవహించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ దినేష్,డీన్ కంప్యూటర్ సైన్స్ బాసాభి చక్రబర్తి,కన్వీనర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతుల

### - జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభు చరణ్



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్:** సంఘసంస్కర్త,కవి, బహు ముఖ ప్రజ్ఞాశాలి,నవయుగ వైతాళికుడు కందుకూరి వీరే శలింగం పంతులని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభు చరణ్ అన్నారు.బుధవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో వాయల్పాడు మండలం,చింతపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో కందుకూరి వీరేశ లింగం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరి స్త్రీ విద్యకై ఉద్యమించి బాలికల పాఠశాలను ప్రారంభించి మగ పిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహవిద్యా విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసే వారని కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి వితంతువులై అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారన్నారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు కందుకూరి జరిపించారన్నారు.కందుకూరి 130కి పైగా గ్రంథాలు వ్రాశారని,గద్య తిక్కన అనే బిరుదును కూడా పొందారన్నారు.పలు సంఘాలు స్థాపించిన కందుకూరి హితకారిణి అనే సంస్థను స్థాపించి తన యావదాస్థిని హితకారిణి సంస్థకు ఇచ్చేశాడన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కందుకూరి వీరేశలింగం జయంతిని తెలుగు రంగస్థల దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా నిర్వహిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడురెడ్డప్పరెడ్డి, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, దామోదర్, యోగరం జని, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.